www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 14 ఏప్రిల్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి -కందుకూరు : మండలంలోని దొండపాడు గ్రామానికి చెందిన కట్టా కోటయ్యకి ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం ఎంఎల్‌సి తూమాటి మాధవరావు సిఫార్సు చేయగా రూ. 1,20,000లు మంజూరైంది. సదరు చెక్కును గురువారం తూమాటి మాధవరావు లబ్ధిదారునికి అందజేశారు.


చెక్కు అందజేస్తున్న ఎంఎల్‌సి తూమాటి మాధవరావు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొడుతూ

నేటి నుంచి వామపక్షాల ప్రచార భేరి..!

కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ... అదానీ, అంబానీ అవినీతి, అక్రమాలను వివరిస్తూ...కేంద్ర విధానాలకు తానా తందానా అంటున్న అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన విధానాలను ప్రజలకు వివరించడానికి సిపిఎం, సిపిఐ నేటి నుంచి ప్రచార భేరిని ప్రారంభించనున్నాయి. 15 రోజులు పట్టణాలు, పల్లెలు, వాడలు, వీధులు ప్రజలను చైతన్యం చేయనున్నారు. మే1 నెల్లూరు నగరంలోని నర్తకి సెంటర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈపార్టీ నేతలు, కార్యకర్తలు సమాయత్తమవుతున్నారు..

మే1న నెల్లూరులో భారీ బహిరంగ సభ

ప్రచార భేరి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం, మోడీ, అమిత్‌షా నాయకత్వంలో దేశంలో మతోన్మోదాన్ని రెచ్చ గొడుతున్నారు. ప్రజలను అన్ని రకాల ఇబ్బందులకు గురిచేస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేస్తూ, మాసివేసి పనిచేస్తుంది.. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు, నిరంతరంగా పెంచుతుంది. మరో వైపు దేశంలో మతాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య చిచ్చుపెడుతోంది. దీనిని వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ దేశవ్యాపితంగా ప్రచార భేరి నిర్వహిస్తుంది. బిజెపి విధానాలను ప్రజలను వివరించి, చైతన్య వంతం చేయడానికి సన్నాహాలు చేస్తుంది. రాహూల్ గాంధీ ఎంపి సభ్యత్వాన్ని రద్దు చేయడం, కేసు నమోదు చేయడం, ఇతర రాజకీయపార్టీల పట్ల ఆహంకార దోరణీ అనేక విషయాలను ప్రజలను వివరించనున్నారు. బిజెపి అవలంభిస్తున్న విధానాలను తిప్పికొట్టాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, వైసిపి నోరు మెదపడం లేదు. అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టుకు నిధులు సేకరణ, పట్టణ సంస్కరణలు, పన్నుల బాదుడు., విషయంలో వైసిపి ప్రభుత్వం నోరుమెదపడం లేదు. బిజెపి విధానాలను వ్యతిరేకించకపోగ, సమర్ధించడం, చేస్తుంది. ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వంతపాడడంతో ప్రజల జీవన ప్రమాణాలు, పరిస్థితులు దారుణంగా మారాయి. ఈ విషయాలను ప్రజలను వివరించడానికి వాపమక్షాలు సిద్ధమయ్యాయి.

నేటి నుంచి ప్రచారం భేరి..!

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, ప్రతిపక్షపార్టీ తీరును ఎండగడుతూ నేటి నుంచి సిపిఎం, సిపిఐ పార్టీలు ప్రచారం భేరి నిర్వహించనున్నారు. నేడు ఉదయం 9 గంటలకు స్థానిక విఆర్‌సి సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ప్రచార భేరి ప్రారంభిస్తారు. గాంధీబొమ్మ వరకు కరపత్రాలు పంపిణీ చేస్తారు. 38 మండలాల్లో ప్రతిరోజూ ప్రచారం నిర్వహించనున్నారు. వామపక్షపార్టీల నేతలు పట్టణాలు, గ్రామాలు, వార్డులు, వీధుల్లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తారు. ప్రతి రోజూ సాయంత్రం ఆయా కేంద్రాల్లో జనరల్ బాడీ సమావేశాలు ఏర్పాటు చేస్తారు. వార్డుల్లోనూ ప్రచార సభలు నిర్వహించనున్నారు. నేటి నుంచి 30 వతేది వరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. అన్ని డివిజన్‌లను వామపక్షపార్టీల ముఖ్య నేతలు ప్రచారంలో పాల్గొంటారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, నెల్లూరు నగరం, రూరల్‌లో జరిగే సభల్లో పాల్గొంటారు. కందుకూరులో సిపిఎం నేత ఎం. మోహన్‌రావు, బుచ్చిరెడ్డిపాళెంలో చంద్ర రాజగోపాల్, జి. వెంకమరాజు, కావలిలో పులిగండ్ల శ్రీరాములు, నెల్లూరు టౌన్‌లో మూలం రమేష్, మాదాల వెంకటేశ్వర్లు, దామా అంకయ్య పాల్గొంటారు.

ప్రచార భేరికి సన్నద్ధమవుతున్న డుప్పు కళాకారుల రీహార్సల్స్

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భాదిత కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు :రూరల్ మండలం కొత్త వెల్లంటి పరిధిలోని గలస మిట్ట గిరిజన కాలనీ లో గురువారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదం కారణంగా ఇండ్ల చిన్న సుబ్బయ్య పూరిల్లు సర్క్యూట్తో పూర్తిగా దగ్ధమైంది. బాధితుడి ఇంట్లోని టీవీ ,సింగల్ కాటు మంచం, గ్యాస్ స్టవ్, రూ.3 వేలు నగదు, డబ్బులు ఆధార్ కార్డులు,రేషన్ కార్డు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాన్ని సిపిఎం రూరల్ మండల కమిటీ సభ్యులు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిని కలిసి పరిస్థితిని వివరించారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందజేసి చిన్న సుబ్బయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గారిని కలిసి వినతి పత్రం అందించారు. సిపిఎం రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు, మాజీ ఎంపిటిసి పూడిపర్తి జనార్ధన్, ఆవుల నాగ రాజు, పి నారాయణ, జువ్వల మోహన్ ఉన్నారు.

'విఎస్‌యు'లో సెమినార్

ప్రజాశక్తి- వెంకటాచలం : సింహపురి విశ్వవిద్యాల యంలో గురువారం సెరికల్చర్, ఎపికల్చర్ స్కోప్ ఆఫ్ రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కార్యకలాపాలపై సెమినార్‌ను నిర్వహించారు. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ లెక్చర్ సిరీస్‌లో భాగంగా, సెంటర్ ఫర్ ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కార్యక్రమంలో ప్రముఖ శాస్త్రవేత్తలు డా.ఆర్.కె. మిశ్రా, డైరెక్టర్ (రిటైర్డ్) సెంట్రల్ సిల్క్ బోర్డ్, బెంగళూరు, డాక్టర్ పి.వి. రామి రెడ్డి, ప్రిన్సిపల్ సైంటిస్ట్ హెడ్, ఎంటమాలజీ, న్స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చర్, బెంగళూరు, ఇండియా వరుసగా సెరికల్చర్, ఎపికల్చర్పై ప్రసంగించారు. వైస్ ఛాన్సలర్ జి.ఎం. సుందరవల్లి, మాట్లాడారు.

కార్పొరేషన్ అభివృద్ధికి కృషి

కమిషనర్ వికాస్ మర్మట్

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్‌గా వికాస్ మర్మట్ ఐఏఎస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నగర పాలక సంస్థ మేయర్ ఛాంబర్‌కు వెళ్లి పొట్లూరి స్రవంతిని మర్యాదపూర్వకంగా కలుసుకుని నగరాభివద్ధికి సంభందించిన వివిధ అంశాలపై కమిషనర్ చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు నగర పాలక సంస్థ అన్ని విభాగాల సిబ్బందితో పాటు, ప్రజా ప్రతినిధులు, నగర ప్రజల సహకారంతో కార్పొరేషన్ అభివృద్ధికి కషి చేస్తానన్నారు. నగరపాలక సంస్థ అన్ని విభాగాలతో సమీక్షలు నిర్వహించి నగరాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న వికాస్ మర్మట్

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ ను నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది కలుసుకుని పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలెక్టరేట్‌కు చేరుకొని జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్పొరేషన్‌కు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

మట్టి పరీక్షలు చేయించుకోవాలి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :రైతులు విధిగా భూమికి సంబంధించి మట్టి పరీక్షలు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎం హేమంత్ భరత్‌కుమార్ చెప్పారు. మట్టిపరీక్ష వారోత్సవాల సందర్భంగా మండలంలోని పోకూరు రైతుభరోసా కేంద్రం నందు ఉద్యానవన, వ్యవసాయ సహాయకులకు గురువారం అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో మట్టి పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కందుకూరు వ్యవసాయ శాఖ సబ్‌డివిజన్ టెక్నికల్ వ్యవసాయాధికారి సిహెచ్‌విఎల్ దుర్గా తెలిపారు. అనంతరం అప్పనబోయిన మాల్యాద్రికి చెందిన పొలంలో సిబ్బందికి మట్టి నమూనా సేకరణ విధానంపై వివరించారు.

వలేటివారిపాలెంలో..

ప్రజాశక్తి -గుడ్లూరు : గుండ్లపాలెం రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అద్యక్షతన మండలంలో అన్ని రైతు భరోసా కేంద్రాల గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యాన సహాయకులకు భూ ఆరోగ్యం, మట్టి నమూనా సేకరణ మీద మండల స్థాయి శిక్షణ గురువారం నిర్వహించారు. వ్యవసాయాధికారి వి. గీతా ప్రకాష్ మాట్లాడుతూ భూసార నిర్ధారణ చేసి రైతులు వేయాలనుకునే పంటలకు నత్రజని, భాస్వరం, పొటాష్ మరియు సూక్ష్మపోషక ఎరువుల మోతాదును సూచించారు. భూసార పరీక్ష ఆధారంగా ఎరువులు వాడినట్లయితే సాగుబడి ఖర్చు తగ్గించుకొచ్చని తెలిపారు. అందరు గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

ఈశ్వరీభూషణం ప్రతిభ

ప్రజాశక్తి -కందుకూరు : శ్రీశ్రీ కళావేదిక ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలో జరిగిన 48 గంటలు ప్రపంచ తెలుగు సాహితి బ్రహోత్సవాల కార్యక్రమంలో కందుకూరుకి చెందిన కవయిత్రి ఉపాధ్యాయురాలు ఈశ్వరీభూషణం నాలుగు ప్రపంచ రికార్డులను సాధించారు. 2000 మంది కవులు కళాకారులతో తిరుపతి మహతి ఆడిటోరియంలో ఐఎస్‌ఒ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కతిక సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో 48 గంటలు పాటు నిరవధికంగా కార్యక్రమం గురువారం నిర్వహించినందుకు శ్రీశ్రీ కళా వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి, సాహితీ బ్రహ్మోత్సవాలు ప్రోగ్రాం ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శి ఈశ్వరీభూషణం ను ఘనంగా సత్కరించారు. నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, అమేజింగ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, మార్వేర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, కల్చరల్ అసోసియేషన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఈశ్వరీభూషణం పేరు నమోదైంది. ఇంతటి ఘన సత్కారం అందించిన శ్రీశ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ ప్రతాప్‌కి, ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఇంద్ర కుమార్ రాజుకి ఆమె కతజ్ఞతలు తెలిపారు. పలువురు అభినందనలు తెలిపారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి -కందుకూరు : పట్టణంలోని అంకమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణ పనులు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతున్నాయి. అంకమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణానికి దాతలు భక్తులు స్పందిస్తున్నారు. గురువారం పొడపాటి వెంకటరావు భార్య అంజమ్మ కుమారుడు రాఘవరావు భార్య యామిని రూ.25,016లు ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావుకు అందజేశారు.

'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-నెల్లూరు : ఎంఎల్ఎ అనిల్ కుమార్ యాదవ్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. గురువారం ఆయన 53వ డివిజన్ లోని గాంధీ గిరిజన కాలనీలో ఇంటింటికి వెళ్లి కార్యక్రమాన్ని నిర్వహించారు. 2024 ఎన్నికల్లో వైసిపికి మరో సారి అవకాశం ఇవ్వాలని అభ్యర్ధించారు. స్థానిక కార్పొరేటర్ దేవరకొండ సుజాత పాల్గొన్నారు.

పరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి -గుడ్లూరు : రామాయపట్నం పోర్టు దగ్గరికి నిర్మిస్తున్న రహదారి కోసం రైతుల దగ్గర సేకరించిన భూములకి పరిహారం చెల్లించాలని మండలానికి చెందిన 14 మంది రైతులు ఆందోళన కార్యక్రమం మూడో రోజుకు చేరింది. పరిహారం ఇప్పించేంతవరకు గ్రానైట్ లారీలను పోనివ్వకుండా అడ్డుకోవడంతో వాహన రాకపోకలు గత రెండు రోజులుగా స్తంభిం చిపో యాయి. గతంలో అనేకసార్లు జరిగిన అధికారులు రైతులు మధ్య చర్చలు కావడంతో రైతులు గ్రామస్తుల సహకారంతో ఆందోళనకు దిగారు. దీంతో దిగొచ్చిన అధికారులు పోలీసుల సహకారంతో బుధవారం చర్చలు జరిపారు. పూర్తి స్థాయిలో పరి హారం చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా వాహనాలను పోర్టు దగ్గరకు విడుదల చేశారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -కందుకూరు : స్థానిక సిపిఐ కార్యాలయంలో ఈనెల 16న విజయవాడ నగరంలో జై భారత్ సంస్థ ఆధ్వర్యంలో జరగనున్న జై భారత్ సామాజిక విప్లవ రణభేరి సదస్సుకు సంబంధించిన గోడ పత్రిక గురువారం ఆవిష్కరించారు. జై భారత్ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు రెహమాన్ మాట్లాడారు. కె మాల్యాద్రి, వెంకటేశ్వర్లు, రమణయ్య పాల్గొన్నారు.

ప్రచార భేరి వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం దేశ సంపదను అదాని, అంబానీ వంటి సంపన్నులకు దోచిపెడుతూ, ప్రజా వ్యతిరేక విధానాలను, మతోన్మాద చర్యలను నిరసిస్తూ సిపిఎం, సిపిఐ సంయుక్తంగా నేటి నుంచి ఈ నెల 30వ తేది వరకు 'ప్రచారభేరీ' నిర్వహించనున్నట్లు సిపిఎం ,సిపిఐ జిల్లా కార్యదర్శులు మూలం రమేష్, దామా అంకయ్యలు పేర్కొన్నారు. గురువారం సంతపేటలోని సిపిఐ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు 'ప్రచార భేరీ'కి సంబంధించిన వాల్‌పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందరభంగా వారు మాట్లాడారు. సిపిఎం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సయ్యద్ సిరాజ్, షాన్‌వాజ్, నంది పోగు రమణయ్య, ఏఐవైఎఫ్ నాయకులు మున్నా, మధు పాల్గొన్నారు.

క్రీడా విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి -కందుకూరు

'ప్రకాశం' ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న క్రీడా ఉత్సవాలలో భాగంగా గురువారం బాలుర షటిల్ పోటీలు ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా బాస్కెట్ బాల్ ప్రధాన కార్యదర్శి, టి.ఆర్.ఆర్ ఫిజికల్ డైరెక్టరు టి.సుబ్బారావు పరిశీలకునిగా విచ్చేసి విద్యార్థులను ఉత్సాహపరిచారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన వారిని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య అభినందించారు. రెండో సంవత్సరం సిఎస్ఇ బ్రాంచ్ చెందిన విద్యార్థి యు సాయి చరణ్, తొలి సంవత్సరం ఈసిఇ విద్యార్థి సి. హెచ్.వెంకటేశ్వర్లు షటిల్ విన్నర్స్‌గా నిలిచారు. ద్వితీయ స్థానంలో ఎం బాల సాయి, కే.దుర్గాప్రసాద్ నిలిచారు. 100 మీటర్ల బాలికల రన్నింగ్ రేస్ లో పి సౌజన్య, ఎన్ కుమారి(డిప్లమో),ఈ కష్ణవేణి ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలలో నిలిచారు. బాలికల షటిల్ పోటీలలో ఫైనలియర్ ఐటి వి.తేజశ్రీ, కె లికిత ప్రథమ స్థానంలో, జి.మౌనిక, ఎం.పూజిత ద్వితీయ స్థానంలో నిలిచారు. బాస్కెట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి. సుబ్బారావు మాట్లాడుతూ ప్రయివేటు విద్యా సంస్థలంటే గ్రౌండ్‌లే ఉండని దుస్థితిని రూపు మాపిన ఘనత ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీకి దక్కుతుం దన్నారు. జిల్లాలోని పలువురు విద్యార్థులు వేసవి శిక్షణ కూడా నిర్వహించే అవకాశం ప్రకాశం బాస్కెట్బాల్ కోర్టులో పలు దాపాలు లభించిందన్నారు. బాలికల క్యారమ్స్ పోటీలను బాలుర ఉన్నత పాఠశాల పి.డి. డి. రత్నకుమార్, రాజ్యలక్ష్మి లు పరిశీలకులుగా వ్యవహరించారు. వాలీబాల్ ఎనిమిది టీములకు ఫస్ట్ రౌండ్ పూర్తయింది. శుక్రవారం సాయంత్రానికి ఫైనల్స్ పూర్తి చేసి విన్నర్స్‌ను ప్రకటిస్తారని కరస్పాండెంట్ రామయ్య పేర్కొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న కంచర్ల రామయ్య

సంక్షేమ పథకాలతో పేదలకు భరోసా : మానుగుంట

ప్రజాశక్తి - లింగసముద్రం : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతు న్నాయని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన లింగసముద్రం-2 సచివాలయం పరిధిలోని జంపాలవారిపాలెం, ఎస్.సి కాలనీ,పాముళ్ళ కాలనీ, వాకమళ్లవారిపాలెం గ్రామాల్లో గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వాకమళ్లవారిపాలెంలో సిమెంట్ రోడ్లు వేయాలని గ్రామస్తులు ఎంఎల్ఎను కోరారు. అనంతరం ఆయన సచివాల యం-2లో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వచ్చిన అర్జీల గురించి చర్చించారు. మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య, తహశీల్దార్ సుధాకర్, ఎంపిడిఓ శ్యాంబాబు,వైసిపి మండల కన్వీనర్ పి.తిరుపతిరెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ వరికూటి క్రిష్ణారెడ్డి, సర్పంచ్ పులి రాఘవులు,వైసిపి నాయకులు ఉప్పుత్తి బాబురెడ్డి, ఆదినారాయణ,మట్టే నాగేశ్వరరావు ఉన్నారు.

పొదలకూరు : రాష్ట్రంలో పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలం సూరాయపాళెం గ్రామంలో గురువారం సాయంత్రం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండల ప్రజా ప్రతి నిధులు, వివిధ శాఖల అధికారులు, వైసిపి నాయకులు జి.గోపాల్ రెడ్డి, మద్దిరెడ్డి రమణారెడ్డి, వాకాటి శ్రీనివాసులురెడ్డి, ఎం. శేఖర్ ,వేణుగోపాల్ రెడ్డి గజ్జల మల్లారెడ్డి, వెంకట రమణారెడ్డి ఉన్నారు.


లింగసముద్రం మండలంలో..

సమస్యలపై దృష్టి సారించరూ..!

ఎస్ఐకి సమస్యలు స్వాగతం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మండలంలో చట్టపరమైన సమస్యలు అనేకం ఉన్నాయి. ఆయా సమస్యలపై నూతన ఎస్ఐ దృష్టి సారించాల్సిన అవసరముంది. మండలంలో ప్రభుత్వం అధికారికంగా వలేటివారిపాలెం, పోకూరు గ్రామాల్లో మద్యం షాపులను నిర్వహిస్తోంది. అనధికారికంగా బెల్టుషాపుల ద్వారా దాదాపు అన్ని గ్రామాల్లోనూ మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. నిషేధిత గుట్కా వ్యాపారం గుట్టుగా సాగుతుంది. వలేటివారిపాలెం, పోకూరు ప్రధాన సెంటర్లలో ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయి. పోకూరులో ప్రధాన రహదారి జెడ్‌పి ఉన్నత పాఠశాల ఉంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రధాన సెంటరులో బస్సు దిగి అక్కడ నుంచి పాఠశాల వరకు నడిచి వెళ్లాల్సి ఉంది.ఆ మార్గంలో ఉన్న దుకాణాలలో అనధికారికంగా మద్యం విక్రయిస్తుండటంతో మందుబాబులతో రద్దీగా ఉంటుంది. దీంతో ఇబ్బందులు పడుతున్నట్లు విద్యార్థులు చెబుతున్నారు. కూనిపాలెం బస్టాండు సెంటరులోనూ దాబా పేరుతో మద్యం అమ్మకాలు సాగిస్తున్నారని తెలుస్తోంది. ఇంకా ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. పశ్చిమ ప్రాంతంలో ఇటుక బట్టీల నిర్వాహకులు కొందరు చెరువుల్లో మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. కోడిపందాలు, పేకాట శిబిరాలు సైతం గ్రామాల్లో జరుగుతుంటాయి. సమస్యలు చెప్పుకునేందుకు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లినవారిని చులకనగానే సిబ్బంది చూస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఎక్కువగా రాజీలు చేసి పంపిస్తుంటారనేది బహిరంగ రహస్యమే. కేసులు నమోదు చేసినా ఆ వివరాలు గోప్యంగానే ఉంచుతారు. మీడియా వివరాలు అడిగినప్పటికీ చెప్పేందుకు నిరాకరించిన ఘటనలున్నాయి. దీంతో ఇక్కడ పారదర్శకత లోపి స్తోంది. పోలీసుల పనితీరుపై విమర్శలు పెరుగుతున్నాయి.

బి సుదర్శన్ యాదవ్ శిక్షణ పూర్తయిన అనంతరం ఎస్ఐగా ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. ఆయన పని చేసిన కాలంలో అనేక ఆరోపణలను ఎదుర్కొన్నారు. ఓ కేసు విషయంలో తప్పుడు సమాచారంతో కేసు నమోదు చేసి, విచారణలో వాస్తవం తెలియడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తిరిగి కేసును నమోదు చేశారు. ఆయన వ్యవహారశైలి 'దూకుడు'గానే ఉండేదని ప్రజల నుంచి విమర్శలున్నాయి. ఎస్ఐ పనితీరుపై సిఐతో పాటు డిఎస్పీకు తెలిపినప్పటికీ చర్యలు శూన్యంగానే ఉన్నాయి. ప్రస్తుతం ఆయన విఆర్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో నూతనంగా సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా మహేంద్ర నాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. మండలంలో ఉన్న సమస్యలపై దృష్టి సారించి, సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

ఫిర్యాదు ఇచ్చేందుకు వచ్చి కిందనే కూర్చున్న మహిళలు

నేడు అంబేద్కర్ జయంతి

ప్రజాశక్తి -కందుకూరు : ఈ నెల 14న కందుకూరు అంబేద్కర్ విగ్రహం కూడలిలో జరిగే అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమంలో ప్రజలు, ప్రజా స్వామిక వాదులు, అంబేద్కరిష్టులు, దళిత బహుజన సంఘాల ప్రతినిధులు హాజరై జయప్రదం చేయాలని ప్రజాసంఘాల నాయకులు గురువారం జరిగిన సమా వేశంలో కోరారు. సమావేశంలో ఎఐడి ఉపాధ్యక్షుడు చనమాల కోటేశ్వరరావు, అంబేద్కరిష్ట్ బి.వెంకటేశ్వర్లు, న్యాయవాది ముప్పవరపు. కిశోర్, సిపిఐ కార్యదర్శి బూసి సురేష్, సీనియర్ జర్నలిస్ట్ ఉప్పుటూరి మాధవ, బిఎస్‌పి ఇన్‌ఛార్జి బెజవాడ కొండయ్య, పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుజమ్మలమడుగు రవి, ఎస్‌టి, ఎస్‌సి, బిసి మైనారిటీ సంక్షేమ సంఘం నాయకులు పందినరశింహా, పరుసు ఎలమంద, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కూడల భాస్కర్ ఉన్నారు.



ఎస్ఐకి అభినందనలు

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు పట్టణ ఎస్ఐ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన షేక్ మహమ్మద్ హనీఫ్‌ని పట్టణ ముస్లిం డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ నాయకులు గురు వారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని అనేక సమస్యలు వారి దష్టికి తీసుకురావడం జరిగింది. వారిని కలిసిన వారిలో ముస్లిం డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్యక్షులు మౌలానా, ఎంఎ నసీర్, ఎండిఓ అధ్యక్షులు షేక్ ముస్తఫా, ఎండిఓ ప్రధానకార్యదర్శి సయ్యద్ రఫీ ఉద్దీన్ అహ్మద్, కమిటీ సభ్యులు అసద్ ఉన్నారు. పట్టణ ఎస్ఐగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన షేక్ మహమ్మద్ హనీఫ్‌ని పట్టణ వైసిపి నాయకులు కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని అనేక సమస్యలు వారి దష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎస్‌కె రఫీ, జేసిఎస్ కోఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, రహీం, సలాం, సుల్తాన్, కోటేశ్వర రావు, జిలాని, నయీమ్ భాష, ఖాజా హుస్సేన్, అమీర్ పాల్గొన్నారు.

ఇంటింటా వైసిపి ప్రచారం

ప్రజాశక్తి -ఉలవపాడు : మండలంలోని కరేడు, పెద్దపల్లిపాలెం గ్రామ సచివాలయం2 పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరిగి జగనన్న ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ఏ విధంగా లబ్ధిపొందుతున్నారని తెలుసుకొని గహ యజ మానుల నుండి అంగీకారంతో గహాలకు జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లను అంటించారు. సచివాలయం కన్వీనర్ నాయుడు, మాధవి, వాలంటీర్లు, గహసారథలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : గ్రామాల్లో జగనన్న నువ్వే నా నమ్మకం కార్యక్రమం జరుగుతుంది. మండలంలోని బడేవారి పాలెం గ్రామంలో బుధవారం రాత్రి జడ్పీటిసి ఇంటూరి భారతి, వైసిపి నాయకులు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. స్టిక్కర్లు అంటించారు. అదేవిధంగా అంకభూపాలపురం పంచాయతి రామచంద్రాపురం, పోలినేనిచెరువు పంచాయతిలోనూ గురువారం కార్యక్రమాలు జరిగాయి. ఆయా కార్యక్రమాల్లో వైసిపి నాయకులు ఇంటూరి హరిబాబు, నల్లమోతు చంద్రమౌళి, బాపతు మాలకొండారెడ్డి, యాళ్ళ శివకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.


వలేటివారిపాలెంలో...

తోటపల్లిగూడూరు : రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 7వ తేదీ నుంచి జగనన్న నువ్వే మా భవిష్యత్తు అనే కార్యక్రమం జరుగుతోంది. మండలంలోని నరుకూరు పంచాయతీలో ఆ కార్యక్రమం గురువారం ముగిసింది. మాజీ సర్పంచ్ ఆకుల మధు ద్వారా సచివాలయాల మండల ఇంచార్జ్ తలమంచి సురేంద్ర బాబు సచివాలయం పరిధిలోని 20 మంది వాలంటీర్లకు 20 సర్వే పుస్తకాలు అందజేశారు. జగనన్నకు ప్రజా మద్దతు సర్వే కార్యక్రమాన్ని సచివాలయం కన్వీనర్ పోట్లూరి సురేఖ, ఇనమాల శ్రీను అమరేంద్రలు కేవలం ఆరు రోజుల్లో పూర్తి చేశారు. సర్వే పూర్తి చేసినవారిని ఆ గ్రామ నాయకుడు, మాజీ సర్పంచ్ ఆకుల మధులను మండల జగనన్న కమిటీ ఇంచార్జ్ సురేంద్ర బాబు అభినందించారు.

పొదలకూరు సైన్స్ క్లబ్‌కు

జాతీయ స్థాయి గుర్తింపు

ప్రజాశక్తి -పొదలకూరు : భారత ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారి ఆధ్వర్యంలో నడుస్తున్న విజ్ఞాన్ ప్రసార్ వారి విప్ నెట్ క్లబ్బులు మనదేశంలో సుమారు 3,500 ఉన్నాయి. అందులో మన రాష్ట్రంలో గుర్తింపు పొందిన 50 విప్ నెట్ క్లబ్బులు ఉన్నాయి. ల్లాలో ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ఏకైక సైన్స్ క్లబ్, పొదలకూరు బాలుర ఉన్నత పాఠశాలలో ఉంది. సర్ సివి రామన్ సైన్స్ క్లబ్ అనే పేరుతో 2019లో ఈ సైన్స్ క్లబ్ ను విజ్ఞాన్ ప్రసార్ వారి అనుమతితో, సైన్స్ ఉపాధ్యాయుడు ఏ.వి. సుధాకర్ క్లబ్ కోఆర్డినేటర్ గా దీనిని స్థాపించారు. 2020,2021 సంవత్సరాల్లో సైన్స్ క్లబ్ నిర్వహించిన అనేక కార్యక్రమాలకు గుర్తింపు అభించింది. 2022 విద్యా సంవత్సరానికి గాను సైన్స్ క్లబ్ నిర్వహించిన అనేక వైజ్ఞానిక, సామాజిక కార్యక్రమాలను పరిగణలోకి తీసుకున్నటువంటి విజ్ఞాన్ ప్రసార్ గురువారం ప్రకటించిన అత్యుత్తమ సైన్స్ క్లబ్ జాబితాలో పొదలకూరు సైన్స్ క్లబ్ స్థానం సంపాదించింది. ప్రశంసా పత్రాన్ని సైన్స్ ఉపాధ్యాయుడు ఏ.వి .సుధాకర్ ,నెల్లూరు జిల్లా విద్యాశాఖ అధికారిణి ఆర్.ఎస్. గంగాభవాని చేతుల మీదుగా అందుకున్నారు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిని శ్రీమతి గంగాభవాని సుధాకర్ ను అభినందించారు. పాఠశాలకు గుర్తింపు రావడం పట్ల ప్రధానోపాధ్యాయులు కె .సనత్ కుమార్ ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

చెంచురామయ్య సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి-ఉదయగిరి: గండిపాలెం ప్రాజెక్ట్ సాధకులు పొన్నెబోయిన చెంచురామయ్య ఎనలేని సేవలు అందించిన మహోన్నత వ్యక్తి అని తూర్పు రాయలసీమ టీడీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పొన్నెబోయిన చెంచులబాబు యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసి న వర్ధంతి వేడుకలకు కంచర్ల శ్రీకాంత్ పాల్గొని మాట్లాడారు. గండిపాలెం ప్రాజెక్ట్ సాధకులు, ఉదయగిరి మాజీ శాసనసభ్యులు పొన్నెబోయిన చెంచురామయ్య 21వ వర్ధంతి వేడుకలకు హాజరు కావడం సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో బీసీ సామాజిక వర్గం నుండి తొలి ఎమ్మెల్యేగా చెంచురామయ్య గెలుపొంది రెండు సార్లు సమితి అధ్యక్షులుగా చేశారని గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని సేవలందించిన గండిపాలెం ప్రాజెక్ట్ సాధనకు ఎంతగానో కృషి చేశారన్నారు.నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా రోడ్లు అభివృద్ధి, తాగు, సాగు నీరు అందించడంలో ముఖ్య పాత్ర పోషించారని గుర్తు చేశారు. చెంచురామయ్య ఆశయ సాధన కోసం వారి కుమారుడు టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కుమారుడు చెంచులబాబు యాదవ్ అన్ని విధాలుగా కృషి చేస్తున్నారన్నారు. అనంతరం కంచర్ల శ్రీకాంత్, చెంచ లబాబు యాదవ్ ను గజమాలతో సత్కరించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు చింతల బోయిన బయన్న, మైనార్టీ నాయకులు రియాజ్, బొజ్జ నరసింహులు, రాజా, నరసింహ రాజు, శివకృష్ణ, రామ్మోహన్, అభిమానులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్: గర్భస్థ శిశులింగ నిర్ధారణ పరీక్షలు చట్ట విరుద్ధమని లింగ నిర్ధారణ పరీక్ష చేసే స్కానింగ్ కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఐఎంఒ బి. శ్రీనివాసరావు, హెచ్ఇఇఒ బి. నరసింహారావులు అన్నారు. గురువారం పట్టణంలోని అభిరామ్ ఆసుపత్రి, కేతీర్ హాస్పిటల్ , బి ఎస్ఆర్ హాస్పిటల్ , శ్రీ వెంకటేశ్వర ప్రజా వైద్యశాల నిత్య డయాగ్నొస్టిక్ స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య ఆదేశాల మేరకు స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు లింగ నిర్ధారణ పరీక్షలు చేయరాదని చేసిన వారిపై పిసి పిఎన్ డిటి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా బాల్యవివాహాలను అరికట్టాలని ఆడపిల్లలను భారం కాదనిచావాలని తెలియజేశారు. స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే మొదటి సారి పదివేల రూపాయలు జరిమానా, మూడు సంవత్సరాలు జైలు శిక్ష రెండవసారి మరల అదే తప్పు చేస్తే రూ.50వేలు జరిమానా ఐదు సంవత్సరాలు జైలు శిక్ష ధ్రువీకరణ పత్రం రద్దు చేయబడుతుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.కార్యక్రమంలో అభిరాం ఆసుపత్రి అధినేత డాక్టర్ మేకపాటి దీప్తి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైద్యాధికారి పెంచలయ్య

డిబిఎస్‌లో యూత్‌ఫెస్ట్

ప్రజాశక్తి-కావలి: టీమ్ స్పిరిట్, లీడర్ షిప్ క్వాలిటీస్ విద్యార్థులలో పెంపొందించే కార్యక్రమం యూత్ ఫెస్టి అని డి.బి.ఎస్ ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ డాక్టర్ దామిశెట్టి . బాల సురేష్ పేర్కొన్నారు. గురువారం డి. బి. ఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన యూత్ ఫెస్ట్ 2 కె 23 లో భాగంగా పేపర్ ప్రజెంటేషన్, క్విజ్ ప్రోగ్రాంతో పాటు విద్యార్థులు కళాశాల ఆవరణలో అనేక స్టాల్స్, ఫుడ్ స్టాల్స్, గేమ్స్ స్టాల్స్, జూక్ బాక్స్ లాంటి వాటిని ఏర్పాటు చేసుకొని ఐక్యత భావాన్ని చాటుకొని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి. సుదీర్ నాయుడు మాట్లాడుతూ పేపర్ ప్రజెంటషన్ కార్యక్రమం విద్యార్థులలో సజనాత్మక శక్తిని వెలికి తీస్తుందని, నూతన ఆవిష్కరణకు నాంది పలుకుతుందన్నారు. క్విజ్ ప్రోగ్రాం విద్యార్థులు విజ్ఞాన పరిధిని పెంచుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వివిధ కళాశాల నుండి 300 మంది విద్యార్థులు విచ్చేశారు.కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి. సుదీర్ నాయుడుల బహుమతులు, ధ్రువపత్రాలను అందుకు న్నారు.విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్, జూక్ బాక్స్ ప్రోగ్రామ్స్, నత్యాలూ ఇతర కళాశాల నుంచి విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.వి. రావు మాట్లాడుతూ విద్యార్థుల మధ్య ఐక్యతను బిసినెస్ స్కిల్స్ అభివద్ధికి ఇటువంటి కార్యక్రమాలు తోడ్పతాయని తెలిపారు.కార్యక్రమములో కళాశాల ఎ.ఓ.జి. రమేష్ బాబు, అధ్యాపకులు సుజల, ఎస్. నాగకిషోర్, ఎన్.వి. కిషోర్, కె.వేణు గోపాల్, జె.వెంకటేష్, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి మర్రిపాడు క్లస్టర్‌కు చెందిన రైతులు 835పొగాకు బేళ్లను రైతులువేలం కేంద్రానికి తీసుకొచ్చారు. వీటిలో 769బేళ్లను కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. వివిధ కారణాలతో 57పొగాకు బేళ్లను తిరస్కరించారు. అధిక బరువుతో ఉన్న 09పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారు. వీటిలోఎన్ ఎస్ 22 ఎన్ బి24సి ఆర్11ఉన్నాయి.కిలో పొగాకు గరిష్ట ధర రూ.200 కనిష్ట ధర రూ.174.సగటు ధర రూ.191.70నమోదయ్యింది.వేలంలో 9మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు

గ్రావెల్ మాఫియా రాజ్యమేలుతుంది..

ప్రజాశక్తి-కొడవలూరు: అధికారులనిర్లక్ష్యం , ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి వైసీపీ నాయకులకు వాటాల స్వార్థం కారణంగా కోవూరు నియోజకవర్గం ఎడారిగా మారనుందని,కోవూరు నియోజకవర్గ ప్రజలు రైతులు మేలుకోకపోతే రాబోయే రోజుల్లో పెనుప్రమాదం ఎదురుకో వాల్సివస్తోందని టిడిపి మండల అధ్యక్షుడు అమరేంద్ర రెడ్డి హెచ్చరించారు.

ఎన్‌సిసిలో నూరుశాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-కావలి: ఇటీవల ఎన్.సి.సి.లో ప్రకటించిన పరీక్షా ఫలితాలలో కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల ఎన్.సి.సి. యూనిట్ 100శాతం ఉత్తీర్ణత సాధించింది.ఈ సందర్భంగా విశ్వోదయ రెక్టర్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ జవహర్ భారతి ఎన్.సి.సి.లో ఎప్పటినుండో తన ప్రత్యేకత చాటుతుందని,దీనిని ఇలాగే కొనసాగించేందుకు విద్యార్థులు కషి చేయాలన్నారు.జవహర్ భారతి డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ వి.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విక్రమ సింహపురి యూనివర్సిటీ ఫరిధిలో కేవలం జవహర్ భారతి కళాశాలలో ఆర్మెడ్, నావల్ యూనిట్ లు ఉన్నాయని,వాటిని విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె.రాజ గోపాల్ రెడ్డి, సెల్ఫ్ ఫైనాన్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. మాల్యాద్రి, డాక్టర్ “ పి. సుబ్రహ్మణ్యం నాయుడు, “పి. ప్రసాద్ రెడ్డి, ఆర్మడ్ యూనిట్ కేర్ టేకర్ జె. ఎస్. కిరణ్ కుమార్, నావల్ యూనిట్ కేర్ టేకర్ టి. హరికష్ణలు విద్యావంతులను అభినందించారు.చారు. కొడవలూరు మండలం, నార్త్ రాజుపాలెంలోని పిఎస్ ఆర్ కల్యాణమండపంలో నియోజకవర్గస్థాయి టిడిపి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరేంద్ర రెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో గ్రావెల్ మాఫియా రాజ్యమేలుతుందన్నారు.కార్యక్రమంలో చెముకుల చైతన్య కృష్ణ,చెముకుల శ్రీనివాసులు, ఎంపిటిసి సభ్యులు గరికపాటి రాజేంద్రకుమార్, సత్యం రెడ్డి , చక్కా మదన్మోహన్ , కేతి వెంకటరమణారెడ్డి , శ్రీనివాసులురెడ్డి , చెముకుల వెంకయ్య ,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మినుము సాగులో యాజమాన్య పద్ధతులు

ప్రజాశక్తి-కొడవలూరు: వీబీఎన్-8 రకం మినుము సాగులో యాజమాన్య పద్ధతులు ప్రధానమని జిల్లా వనరుల కేంద్రం (డీఆర్సీ) డీడీఏ శివనారాయణ సూచించారు. మండలంలోని యల్లాయపాలెంకు చెందిన అట్లా కోటారెడ్డికి వ్యవసాయశాఖ ద్వారా మినుము వీబీఎన్-8 రకం మినీ కిట్లు ఇచ్చారు. యల్లాయపాలెంలోని మినీ కిట్ మినుము సాగును గురువారం డీడీఏ పరిశీలించారు. పంటలో అక్కడక్కడా పురుగు లక్షణాలు, ఎదుగుదల తక్కువగా ఉండడాన్ని గుర్తించారు. వాటి నివారణకు అవసరమైన మందులను సూచించారు. ఈ సందర్భంగా డీడీఏ మాట్లాడుతూ కొత్త రకాలు సాగులో యాజమాన్య పద్ధతులు కీలకమన్నారు. ఆమె వెంట కేవీకే శాస్త్రవేత్త విజయకుమార్, ఏఓ సిహెచ్ఎస్ లక్ష్మి కవిత లు ఉన్నారు.

పంటను పరిశీలిస్తున్న దృశ్యం

ప్రధాని మోడీని గద్దె దింపాలి

ప్రజాశక్తి-కావలి

మోడీని గద్దెదింపి, దేశాన్ని కాపాడాలని ఈనెల 14నుంచి 21వతేదీ వరకు సిపిఎం-సిపిఐల ఆధ్వర్యాన జరగనున్న “ప్రచారభేరి”ని ప్రజలు ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని సిపిఎం-సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కసాయివీధిలోని “వెలగా శివరామసుబ్బయ్య భవన్”(సిపిఎం కార్యాలయం)లో ఆయాపార్టీల నాయకులు ప్రచారభేరికి చెందిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి రెండవ సారి కేంద్రంలో అధికారానికి వచ్చిన తర్వాత తన మతోన్మాద విధానాలను ‘నగ్నంగా ’బయట పెట్టి,కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఎన్నికల లో ప్రజలకిచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి,స కల ప్రజానీకంపై తీరని భారాలు మోపుతూ పరిపాలిస్తున్నదని తెలిపారు. సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలిస్తానని నిరుద్యోగులకు ఆశలు పెట్టి,ఉన్న 6లక్షల పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగాలను ఊడగొట్టిందన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పి,రైతుల నడ్డి విరగకొట్టి,వారు వ్యవ సాయం నుండి బయటకు వెళ్లిపో యేలా 4 వ్యవసాయ చట్టాలు తెచ్చింద న్నారు. కేంద్ర విద్యుత్ సవరణ చట్టం విద్యుత్ తయారీ నుండి అది వినియోగ దారుని చేరేవరకు మొత్తం ఖర్చు వినియోగదారుడే భరిం చాలని సవరణ చట్టం తేవడం జరిగిందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌లు, మునిసిపాలిటీల్లో ఆస్తిపన్ను పేరుతో, నీటి, చెత్తపన్నుల పేరుతో పట్టణ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు. పెట్రోలు, డీజిల్.గ్యాస్, నిత్యావసర వస్తువులపై ధరలపై నియంత్రణ ఎత్తివేసిందన్నారు. అంబేద్కర్ 132వ జయంతి నాటినుండి వారం రోజులపాటు జరుగనున్న ఈ ప్రచారభేరిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొప్పర్తి నాగరాజు, కె.నరసింహా రావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.పెంచలయ్య, కృష్ణమోహన్, జిల్లా రైతు సంఘం బాధ్యులు పి. శ్రీరాములు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా బాధ్యులు తాళ్లూరు మాల్యాద్రి, పి.పెంచల నరసింహ ,జి. మధు సూదనరావు, తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

‘మా నమ్మకం నువ్వే జగనన్న’


ఆత్మకూరు కరంటంపాడులో

మర్రిపాడులో


ఉదయగిరిలో

బిట్రగుంలో

అల్లూరులో

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని బూదవాడలో సచివాలయ కన్వీనర్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో మానమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించే పలు సంక్షేమ పథకాలు గురించి వివరించారు. జగనన్న సంక్షేమ పథకాలు అమోఘమని ప్రజలు ముఖ్యమంత్రిని అభినందిస్తున్నారన్నారు. ఇంకా మిగిలి ఉన్న ప్రజా సమస్యలను గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు..ప్రతి ఇంటి గోడకు, సెల్ ఫోన్‌కు స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో సర్పంచ్ హరిబాబు, వైసీపీ నాయకులు రామకష్ణారెడ్డి, మధు, శ్రీను పాల్గొన్నారు.

ఉదయగిరి

మండలంలోని బిజ్జంపల్లిలో నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమంను మాజీ సొసైటీ అధ్యక్షులు మూలె. వినయ్ రెడ్డి ఇంటింటా ప్రచారం ముమ్మరం చేశారు. మండల పరిధిలోని బండగానిపల్లి పంచాయతీ బిజ్జంపల్లి గ్రామాల్లో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా మా నమ్మకం నువ్వే జగన్ ఇంటింటా విస్తత ప్రచారం చేశారు. ప్రతి కుటుంబాన్ని పలకరించి సంక్షేమ పథకాలపై ప్రజా అభిప్రాయాలు సేకరించారు. వారి అనుమతితో గృహాలకు సెల్ ఫోన్‌లకు జగనన్న స్టిక్కర్ అతికించి జగనన్నకు మద్దతు తెలిపేందుకు తమ ఫోన్ ద్వారా మిస్సేడ్ కాల్ ఇప్పించారు.కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మూలే సుబ్బారెడ్డి, వెంగళరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

అల్లూరు

మండలంలోని సింగపేట గ్రామంలో వైసిపి మండల కన్వీనర్ దండా కష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముందుగా సచివాలయం వద్ద కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విరివిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల గుండెల్లో జగన్మోహన్ రెడ్డి సుస్థిర స్థానం సంపాదించు కున్నారని కొనియాడారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించు కోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నీలం సాయికుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ ఊటు శ్రీకాంత్ రెడ్డి, ఇనమాల జాకబ్, ఉస్మాన్ షరీఫ్, బత్తల మోహన్ రెడ్డి తదితరులున్నారు.

ఆత్మకూరు అర్బన్

మండలంలోని గ్రామంలో జెసిఎస్ మండల కన్వీనర్ వల్లపనేని రాజేంద్ర ఆధ్వర్యంలో గురువారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి జగనే కావాలన్నారు. ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నాడు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని మహిళలు సంతప్తి వ్యక్తం చేశారు. జెసిఎస్ మండల కన్వీనర్ రాజేంద్ర మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేయని అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలు జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ శేషయ్య, వైసిపి నాయకులు ఉస్మాన్, ఖాసిం ఖాన్, తిరుమల, గహ సారథులు. వాలంటీర్లు పాల్గొన్నారు.

బిట్రగుంట

బోగోలు మండలంలో 16 పంచాయతీలలో మేజర్ రెండు పంచాయతీలలో ఒకటైన బోగోలు పంచాయతీలో వైసీపీ మండల కన్వీనర్ మద్ది బోయిన వీర రఘు, ఆధ్వర్యంలో జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమం జరిగింది. గ్రామాల్లో ప్రతి ఇంటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. గ్రామాల్లో ప్రజలను సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.అనిత,పెంచలయ్య, అంకులయ్య, మేకల శ్రీను, నాయబ్ రసూల్, తోటపల్లి సాగర్, పాపయ్య, విశ్వనాథరావుపేట సర్పంచ్ గండూరి మంజుల, మద్ది బోయిన పద్మమ్మ, ఏ కే సుందర్ రాజ్, 16 పంచాయతీల్లో ఉన్న సర్పంచులు, వార్డు మెంబర్లు, వైసిపి నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా మట్టి అక్రమ తరలింపు..

చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

మట్టిని తరలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అల్లూరు: స్థానిక అల్లూరు చెరువులో అధికార పార్టీ నేతలు రాత్రి, పగలు తేడా లేకుండా యథేచ్ఛగా మట్టిని తరలిస్తూ అందిన వరకు దోచుకుంటున్నారు. ఇదేనా జగనన్న రాజ్యమంటూ సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఈ మండలంలో ప్రభుత్వ సంపదను సంరక్షించాల్సిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పూర్తిగా ముఖం చాటు వేయడంతో ప్రజలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా అవినీతి బాగోతంపై సమాచారం తెలిపితే రెవెన్యూ అధికారులు అధికార పార్టీ నేతలకు ఫలానా వ్యక్తి సమాచారం ఇస్తున్నారని తెలుపుతున్నారు. ఇదే అదునుగా సమాచారం ఇచ్చిన వ్యక్తిపై అధికార పార్టీ నేతలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. నార్త్ ఆములూరు గ్రావెల్ తరలింపు అలాగే మట్టి మాఫియా అవినీతి అక్రమాలపై త్వరలో ఏసీబీ దాడులు జరుగుతున్న నేపథ్యంలో ఓ రెవెన్యూ అధికారి ఇక్కడ నుండి బయటకు వెళ్లేందుకు అంతా సిద్ధం చేసుకున్నారని పూర్తి సమాచారం. అధికార పార్టీ నేతలకు విధేయుడిగా వ్యవహరిస్తూ ఇక్కడ ఆదాయం లేకపోవడంతో అంతా చక్కదిద్దుకున్నారు. ఆ రెవెన్యూ అధికారికి విషయం తెలిపితే రైతుల ప్రయోజనాల కోసం మట్టిని తీసుకు వెళుతున్నారని స్వయంగా తెలుపుతున్నారు. గతంలో రెవెన్యూ అధికారులే దగ్గరుండి గ్రావెల్ మట్టి ఇతర సంపదలను కొల్లగొట్టడం జరిగిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే అధికార పార్టీ నేతలు ప్రభుత్వ భూముల్లో గ్రావెల్, మట్టిని విక్రయిస్తూ ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నా దోపిడీదారులపై చిన్న కేసు కూడా నమోదు కాలేదని అనేకమంది ఆరోపిస్తున్నారు. కలెక్టర్ ప్రత్యేక ఆదేశాలతో గ్రావెల్, మట్టి మాఫియా పై ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

అభివృద్ధి బాటలో నియోజకవర్గం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: ఎంఎల్ఎ ప్రసన్నకుమార్ రెడ్డి కృషితో నియోజకవర్గంతో పాటు మండలం అభివద్ధి పథంలో ముందుకు నడుస్తుందని రాష్ట్ర పశుగణాభివద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని కొమరిక గ్రామంలో పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగ దూడల అందాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ పశు గణాభివద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్ యాదవ్ విచ్చేశారు. ఈ సందర్భంగా అందాల పోటీల్లో గెలుపొందిన దూడల యజమా నులకు బహు మతులు అంద జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాడి పరిశ్రమ రైతులకు ఎంతో లాభం ఇస్తుందన్నారు. ఉచిత సెక్స్ స్టార్టెడ్ రైతులు ఉపయోగిం చుకోవాలని తెలిపారు.అదేవిధంగా తమకు ఏపీ పదవినిచ్చి బీసీ సామాజిక వర్గంపై ముఖ్యమంత్రికున్న పెద్ద మనసును గుర్తు చేశారు. కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి హయాంలో అభివద్ధి సంక్షేమం సమపాళల్లో వెళుతుందన్నారు. మండలాన్ని అతి త్వరలో సుందరంగా తీర్చిదిద్దామన్నారు. త్వరలోనే ముదివర్తి పాలెం కాజ్వే పనులు మొదలు పెడతామన్నారు. 48 కోట్లతో మూడవ నుంచి మైపాడు వరకు విశాలమైన రోడ్లతో సుందరంగా తీర్చిదిద్దబోతున్నామన్నారు. 25 కోట్ల రూపాయలతో పల్లిపాడు నుండి కుడితిపాలెం రోడ్ల విస్తారణ పనులు ప్రతిపాదనలో ఉన్నాయన్నారు. ఎలక్షన్ మొదలయ్యే నాటికి కాజ్వే పనులు ప్రారంభించే ఎన్నికలకు వెళ్తామని స్పష్టం చేశారు.ప్రజల్ని కొందరు పెడదోవ పట్టిస్తున్నారన్నారు. కోవూరు నియోజకర్గ ప్రజలు ప్రసన్నను గుండెల్లో పెట్టుకో ఉన్నారన్నారు.కార్యక్రమంలో వెటర్నరీ జాయింట్ డైరెక్టర్ మహేశ్వరుడు, డాక్టర్ టి.సోమయ్య, వెటర్నరీ ఎడి మురళీకృష్ణ, బివి సురేష్, గీతమ్మ, శ్యామల, జగదీష్, రైతులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఆకస్మికంగా పిహెచ్‌సిలో పరిశీలన

ప్రజాశక్తి కొడవలూరు

స్థానిక పిహెచ్‌సి పరిధిలో ఆన్‌లైన్ ఆరోగ్య సర్వే బేషుగ్గా ఉందని గుంటూరు ఆర్‌డిఒ కార్యాలయ డీడీ శ్రీనివాసులురెడ్డి అభిప్రాయపడ్డారు. గురువారం ఆయన ఆకస్మికంగా పిహెచ్‌సిని సందర్శించి ఆన్లైన్ ఆరోగ్య సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీహెచ్సీ పరిధిలోని ప్రతీ ఒక్కరి ఆరోగ్య పరిస్థితిని స్పష్టంగా ఆన్లైన్లో నమోదు చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో ఈ సర్వేనే రోగులకు వైద్య సేవలందించడంలో కీలకంగా మారనుందని చెప్పారు. ఈ సర్వే ఆధారంగా ప్రతీ ఒక్కరికీ ఆరోగ్య గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం పీహెచ్సీ ద్వారా అమలవుతున్న వివిధ పథకాలను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. డీడీ వెంట స్టాటిస్టికల్ ఆఫీసర్లు సహానా, ప్రత్యూష, వైద్యాధి కారులు ఎం.రామకష్ణ. బాలచంద్రబాబు, వైద్య సిబ్బంది ఉన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న అధికారి

ఈ నెల 15న ప్రజా వేదిక

ప్రజాశక్తి-సీతారామపురం: 2021- 22 ఆర్థిక సంవత్సరానికి గాను మండలంలో జరిగిన 9 కోట్ల 20 లక్షల రూపాయల ఉపాధి హామీ పనులపై గత నెలలో మండలంలోని 14 పంచాయతీలలో నిర్వహి ంచిన సామాజిక తనిఖీ నివేదిక పై ఈ నెల 15వ తేదీన ప్రజా వేదిక నిర్వహించబడుతుందని ఎంపీడీవో ఐజాగ్ ప్రవీణ్ తెలిపారు. ఈ ప్రజా వేదిక కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొనాలని తెలియజేశారు.

పరీక్ష కేంద్రం వద్ద ఉన్న పోలీసులు

పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన ఎస్ఐ

ప్రజాశక్తి-వరికుంటపాడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని స్థానిక ఎస్ఐ విజయ్ శ్రీనివాస్ గురువారం సందర్శిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సిబ్బందితో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు బంధువులు సమయ పాలన పాటిస్తూ పరీక్ష కేంద్రాల వద్ద గుమి గూడకుండా సిబ్బందికి సహరిం చాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నారాయణ, రమణయ్య, కానిస్టేబుల్ లోక్సాని ప్రసాద్, మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన మాజీ ఎంపి

పజాశక్తి ఆత్మకూరు అర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గురువారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఆయన కుమారుడు ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, గడప గడపకు మన ప్రభుత్వం, నియోజకవర్గ పర్యటనలో భాగంగా ప్రజలు తెలిపిన పలు పనుల గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దష్టికి తీసుకొచ్చారు. నియోజకవర్గంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ముమ్మరంగా సాగుతుందని, సంక్షేమ పాలనకు ప్రజలు ఆనందంగా మద్దతు తెలుపుతున్నారని వివరించారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి తాను పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు.

బ్యాగులు పంపిణీసిన దృశ్యం

గ్రామానికి మంచిపేరు తేవాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: అంబేద్కర్ భావాలతో విద్యార్థులు ఎదిగి తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఎస్సీ సెల్ తెలుగుదేశం నాయకులు ఈదూరు చెన్నయ్య పేర్కొన్నారు. గురువారం అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా సోమరాజు పల్లిలోని 50 మంది విద్యార్థులకు బ్యాగ్‌తో పాటు విద్య సామగ్రిని వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అడుగుజాడల్లో విద్యా ర్థులు నడిచి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులతో తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారికి సూచించారు. విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లు అలవర్చుకోవాల న్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు తుమ్మలపెంట హరి, చెముడుగుంట చంద్రశేఖర్, ఈదురు సీనయ్య, నరేష్, రమేష్, చిన్నయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

సెస్ బకాయిలు చెల్లించండి

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు వసూలు చేసిన ఇంటి పన్ను నుంచి 0.08శాతం లైబ్రరీ సెస్ గ్రంథాలయ సంస్థకు జమచేయాలని ఇన్‌ఛార్జి గ్రంథాలయాధికారి నారాయణరావు ఇన్‌ఛార్జి ఎంపీడీవోకు వినతి పత్రం అందజే శారు.2022.23ఆర్థిక సంవత్సరం ముగిసినందున 2023మార్చి నాటికి పంచాయతీలు బకాయి ఉన్న లైబ్రరీ సెస్ నిధులు సంస్థకు జమ చేసి గ్రంథాలయ అభివద్ధికి సహకరిం చాలని కోరారు.